మానకొండూర్: నిమజ్జన ఏర్పాట్లపై సూచనలిస్తున్న అదనపు కలెక్టర్లు

నిమజ్జనం సజావుగా సాగాలి

● అదనపు కలెక్టర్లు ప్రపుల్‌దేశాయ్, లక్ష్మీకిరణ్ ● ఏర్పాట్ల పరిశీలన

మానకొండూర్/కొత్తపల్లి, సెప్టెంబర్ 12 : వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా సాగేలా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్లు ప్రపుల్‌దేశాయ్, లక్ష్మీకిరణ్ అధికారులకు సూచించారు. గురువారం వారు మానకొండూర్ పెద్ద చెరువు, కొత్తపల్లి చెరువు, చింతకుంట కెనాల్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జనానికి విగ్రహాలు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్తపల్లి చెరువు వద్ద చేపడుతున్న పనులపై మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, మున్సిపల్ అధికారులకు సూచనలు చేశారు. ఇక్కడ ట్రైయినీ కలెక్టర్ అజయ్‌యాదవ్, డీఎంహెచ్‌వో సుజాత, విద్యుత్‌శాఖ ఏఈ ఫసీఅహ్మద్, వైద్యాధికారి డాక్టర్ సౌమ్య, సీహెచ్‌వో రాజునాయక్, తదితరులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

● డీవైస్‌వో శ్రీనివాస్‌గౌడ్ ● ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలు ప్రారంభం

కరీంనగర్ రూరల్: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీవైఎస్‌వో శ్రీనివాస్‌గౌడ్

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 12: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని డీవైస్‌వో శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీల్లో భాగంగా గురువారం కరీంనగర్ మండలంలో నిర్వహించిన పోటీలకు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఇక్కడ మండల కార్యదర్శి రమేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు టీ శ్రీనివాస్, కే సౌజన్య, కట్ట సంతోష్, రాజు, ఎస్‌పీఆర్ కట్ట అశోక్, డానియల్ ఉన్నారు.

గంగాధర, సెప్టెంబర్12: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలను ఎంపీవో జనార్దన్‌రెడ్డి, ఎంఈవో వేణుకుమార్ ప్రారంభించారు. మండలంలోని 12పాఠశాలల నుంచి 400మంది విద్యార్థులు పోటీలకు హాజరయ్యారు. ఇక్కడ ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, హెచ్ఎం అనితకుమారి, మండల అధికారి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గంగాధర్, తదితరులు ఉన్నారు.

రామడుగు, సెప్టెంబర్12: వెలిచాల ఉన్నత పాఠశాలలోని క్రీడా మైదానంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపిక పోటీలు ముగిశాయి. గురువారం అండర్-14, 17 విభాగాల్లో బాలురకు ఎంపిక పోటీలు జరిగాయి. ఎంఈవో అంబటి వేణుకుమార్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలకు 12మంది చొప్పున, అథ్లెటిక్స్‌కు ఇద్దరితోపాటు రన్నింగ్, షాట్‌పుట్, లాంగ్‌జంప్‌నను ఎంపిక చేశారు. ఇక్కడ కాంప్లెక్స్ హెచ్ఎం కన్నం రమేశ్, ఎస్‌జీఎఫ్ క్రీడల కార్యదర్శి దత్తాత్రే యశర్మ, పీడీలు వీర్‌పాల్‌రెడ్డి, రూ పారాణి, ఇజాజ్ అహ్మద్, పీఈటీ వెంకటలక్ష్మి, తదితరులు ఉన్నారు.

చిగురుమామిడి, సెప్టెంబర్ 12: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో అండర్-14, 17 క్రీడాపోటీలను జిల్లా పశుసంవర్ధక శాఖ డీడీ, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఇక్కడ మాజీ ఎంపీపీ కొత్త వినీతా శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో ఖాజామొహినొద్దీన్, ఎస్ఐ రాజేశ్, మండల స్థాయి క్రీడల కార్యదర్శి సమ్మయ్య, హెచ్ఎం పావని, విజయలక్ష్మి, రబి యాబస్తి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు దుబ్బాక బాల్‌రెడ్డి, బానోత్ కిషన్‌నాయక్, లింగారెడ్డి, తదితరులు ఉన్నారు.

14న జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపిక పోటీలు

కొత్తపల్లి, సెప్టెంబర్ 12: జిల్లా కేంద్రంలోని డా బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 14న జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ మహిపాల్, కే రవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అండర్-14, 16, 18, 20 విభాగాల్లో బాల బాలికలకు పోటీలు ఉంటాయని తెలిపారు. ప్రతిభ చాటిన వారిని ఈ నెల 19, 20 తేదీల్లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే 10వ తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు జనన ధ్రువపత్రాలతో ఉదయం 8గంటలకు అంబేద్కర్ స్టేడియంలో రిపోర్ట్ చేయాలన్నారు.

'ఏచూరి' మృతిపై సంతాపం

కార్పొరేషన్, సెప్టెంబర్ 12: మార్క్సిస్టు సీతారాం ఏచూరి మరణం జాతీయ రాజకీయాలకు తీరని లోటని మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. గురువారం న్యూఢిల్లీలో సీతారాం ఏచూరి అనారోగ్యంతో తుది శ్వాసను విడిచారు. ఆయన మరణం పట్ల మేయర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, సీతారాం ఏచూరి కార్మికులు, కర్షకుల పక్షాన ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. ఎన్నో ప్రజా సమస్యలను ఆనాడు పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడు అని కొనియాడారు. సీతారాం మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు ప్రకటించారు.

JUSTICE KUMARAYYA COLLEGE OF LAW
(Affiliated to Satavahana University, Karimnagar and Approved by BCI)
Laxmipur-Malkapur, Karimnagar Dist.- 505 451.
Contact No: 96523 12575, 96669 03449

ADMISSION NOTIFICATION FOR CATEGORY-B (Management) SEATS

Applications are invited from the eligible candidates for admissions into LL.B.(3YDC) & LL.M.(Alternative Dispute Resolution) & LL.M.(Constitutional Law) courses under Category-B (Management Quota) for the Academic Year 2024-25.

❖ Eligibility and Admission process as per the State Government and Telangana State Council of Higher Education, Hyderabad guidelines.

Date: 13.09.2024 KARIMNAGAR — Sd/- PRINCIPAL

భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు

● ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి హేయమైన చర్య ● బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
● అసలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా? : సుంకె ● శాంతిభద్రతలు ఉన్నట్టా?లేనట్టా: వొడితల

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై హైదరాబాద్‌లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ తన అనుచరులతో కలిసి దాడి చేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి హేయమైన చర్య అని చొప్పదండి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, వొడితల సతీశ్‌కుమార్, బీఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డారు. అసలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా? అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పట్టపగలే ఓ ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని రౌడీయిజానికి అడ్డాగా మార్చేశారని మండిపడ్డారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్పొరేషన్, సెప్టెంబర్ 12: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నివాసంపై ఎమ్మెల్యే గాంధీ, గుండాల దాడిని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్లు కౌశిక్‌రెడ్డి ఆధారాలు చూపించడంతో గాంధీ అవమానాన్ని తట్టుకోలేక దాడికి పాల్పడ్డాడని ఆరోపించారు. గుండా, రౌడీలకు తాము భయపడబోమని, సీఎం ప్రోద్బలంతోనే ఇదంతా జరుగుతోందని విమర్శించారు. కౌశిక్‌రెడ్డికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

పట్టపగలే హత్యాయత్నమా?: సుంకె

గంగాధర, సెప్టెంబర్ 12: హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గుండాలు పట్టపగలే హత్యాయత్నానికి పాల్పడుతున్నారంటే అసలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా? అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గురువారం ప్రకటనలో మండిపడ్డారు. కౌశిక్‌రెడ్డిని గృహనిర్భంధంలో ఉంచి.. పోలీసుల సాయంతో అరికెపూడి గాంధీ గుండాలు రెచ్చిపోయి దాడులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై న్యాయపోరాటం చేస్తున్న కౌశిక్‌రెడ్డిని ప్రభుత్వం టార్గెట్ చేసిందని, బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

శాంతిభద్రతలు ఉన్నట్టా?లేనట్టా: వొడితల

చిగురుమామిడి, సెప్టెంబర్ 12: రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్టా? లేనట్టా? అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటనలో జారీ చేశారు. రాజధాని నడిబొడ్డున బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంటిపై దాడిని ఖండిస్తున్నట్లు చెప్పారు. కేసీఆర్ హయాంలో సుఖశాంతులతో వికసించిన రాష్ట్రం.. నేడు హత్యలు, దాడులతో కకావికాలంగా మారిందని ఆరోపించారు. ఎమ్మెల్యేల అనర్హతపై పోరాడుతున్న కౌశిక్‌రెడ్డిపై దాడులు చేయించే సంస్కృతి సరికాదని హితువు పలికారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రోద్బలంతోనే దాడి జరిగిందని ఆరోపించారు.

సీఎం డైరెక్షన్‌లోనే దాడులు

ఇల్లందకుంట, సెప్టెంబర్ 12: సీఎం రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లోనే హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి జరిగిందని బీఆర్ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గ యూత్ కోఆర్డినేటర్ జవ్వాజీ కుమార్ పేర్కొన్నారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడిని తెలంగాణ సమాజం హర్షించదన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ దీటుగా సమాధానం చెబుతుందన్నారు.

దాడులు సరికాదు

వీణవంక, సెప్టెంబర్ 12: పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై న్యాయ పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడులు చేయడం సరికాదని బీఆర్ఎస్వీ హుజూరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాపర్తి అఖిల్‌గౌడ్ మండిపడ్డారు. మొన్న సిద్దిపేటలో ఎమ్మెల్యే హరీశ్‌రావు కార్యాలయంపై, నిన్న ఖమ్మంలో వరద బాధితుల పరామర్శకు పోతే అక్కడ దాడికి యత్నం, నేడు ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయడాన్ని తెలంగాణ సమాజం సహించదన్నారు. ఈ దాడులన్నీ సీఎం రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో జరుగుతున్నాయని తెలిపారు.

క్రిమినల్ కేసు నమోదు చేయాలి

కొత్తపల్లి, సెప్టెంబర్ 12: పాడి కౌశిక్‌రెడ్డిపై దాడి చేసిన ఎమ్మెల్యే గాంధీ, అనుచరులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్య తిరుపతి నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాడి జరుగుతున్న సమయంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని మండిపడ్డారు. ప్రజా పాలన చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాక్షస పాలన చేస్తోందన్నారు.

చీరలు, గాజులు మేమే పంపిస్తాం

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్12: పార్టీ ఫిరాయింపులు చేసిన ఎమ్మెల్యేలకు తామే చీరలు, గాజులు పంపిస్తామని బీఆర్ఎస్ సోషల్‌మీడియా మహిళా నాయకురాలు పావనిగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి వ్యతిరేకంగా చెప్పు చూపించిన కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లకు పావని కౌంటర్ ఇచ్చారు. కౌశిక్‌రెడ్డి మాటలకు నొచ్చుకున్న మహిళలు.. ప్రభుత్వం మహిళలపై వ్యవహరిస్తున్న తీరుపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. చెంచు మహిళపై అఘాయిత్యం జరిగినప్పుడు, గిరిజన మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించినప్పుడు ఈ నాయకులు ఎక్కడ ఉన్నారని ఘాటుగా స్పందించారు.

స్తంభాలపై స్టిక్కర్లు వేస్తే చర్యలు

ముకరంపుర, సెప్టెంబర్ 12: విద్యుత్ స్తంభాలపై స్టిక్కర్లు అంటించినా, ప్రకటనలు రాసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ వీ గంగాధర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులకు సత్వర, మెరుగైన సేవలు అందించేందుకు సర్వీస్ వివరాలకు సంబంధించిన నంబర్లను విద్యుత్ సంస్థ స్తంభాలపై రాస్తుందని తెలిపారు. అయితే ఆ వివరాలు కనిపించకుండా స్టిక్కర్లు అంటించడంతో వినియోగదారుడి సర్వీసును త్వరగా తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

13న ఇంటర్వ్యూలు

కలెక్టరేట్, సెప్టెంబర్ 12: జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు క్వాడ్రంట్ ఐటీ డైరెక్టర్ మురళీధర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మడికొండ ఐటీ సెజ్‌లో గల ఆ సంస్థలో ఇన్‌సైడ్ సేల్స్, ప్రీ సేల్స్, ప్రొడక్ట్ ఆఫ్ టెక్నాలజీ సేల్స్ విభాగాల్లో ఖాళీల కోసం ఈ నెల 13న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 2022-24 విద్యా సంవత్సరంలో బీబీఏ, ఎంబీఏ, ఇంజినీరింగ్ పట్టభద్రులైన వారు పాల్గొనవచ్చని తెలిపారు. ఉదయం 10.30 గంటలకు తమ సెజ్‌లో నిర్వహించే వాకెన్ డ్రైవ్‌కు హాజరుకావాలన్నారు.

విద్యార్థినులకు అవగాహన

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 12: మహిళా విద్యార్థినుల్లో క్యాన్సర్, ప్రత్యేకించి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రాధ ముఖ్యఅతిథి హాజరై విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వరలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మఖ్రూర్ సుల్తానా, సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా నిర్వాహకుడు ప్రకాశ్, మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ రజినీదేవి, కళాశాల అధ్యాపకులు, తదితరులు ఉన్నారు.

వ్యక్తిత్వ వికాస తరగతులు

గంగాధర, సెప్టెంబర్ 12: మధురానగర్ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఇంపాక్ట్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అప్పన్నగారి వెంకట్రావు, ఇంపాక్ట్ రీజినల్ ప్రెసిడెంట్ కుతాడి తిరుపతి ఆధ్వర్యంలో గురువారం వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాధించాలనే తపన ఉంటే ఎన్నో అవకాశాలు వస్తాయన్నారు. సమయాన్ని వినియోగించుకుంటూ.. ప్రణాళికతో చదివితే లక్ష్యాన్ని చేరుకుంటామని తెలిపారు. ఇక్కడ ప్రిన్సిపాల్ వారుణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

కేక్‌లు కోసి.. స్వీట్లు పంచి..

చిగురుమామిడి, సెప్టెంబర్ 12: మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్‌రెడ్డి కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులకు స్వీట్లు తినిపించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. తర్వాత మాజీ ఎంపీపీ దంపతులను నాయకులు సన్మానించారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, పీఏసీఎస్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ కరివేద మహేందర్‌రెడ్డి, మండల నాయకులు ఆకవరం శివప్రసాద్, పెనుకుల తిరుపతి, మంకు శ్రీనివాస్‌రెడ్డి, జక్కుల రవి, బిల్ల వెంకట్‌రెడ్డి, బెజ్జంకి రాంబాబు, ఎండీ సర్వర్‌పాషా, ముక్కెర సదానందం, బోయిని మనోజ్, సందీప్‌రెడ్డి, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

కేక్ కట్ చేస్తున్న జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి

ఘనంగా గణేశ్ నిమజ్జనం

నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు

కరీంనగర్ రూరల్: సెప్టెంబర్ 12: నగునూర్ ప్రతిమ, బొమ్మకల్‌లోని చల్మెడ ఆనందరావు వైద్య కళాశాలలో శుక్రవారం గణేశ్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. లడ్డూ వేలం వేసి, వైద్యశాల ఆవరణలో ఊట్టి కార్యక్రమాన్ని ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో గణనాథుడిని నిమజ్జనం చేశారు.

ఖడ్గమృగం పురుగును నివారించాలి

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్12: ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులందరూ ఖడ్గమృగం పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని ఉద్యానవన శాస్త్రవేత్త వేణుగోపాల్ తెలిపారు. ఇప్పల్‌నర్సింగాపూర్‌లో ఆయిల్‌పాం తోటను వేణు, లోహియ కంపెనీ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ కీటకాల నివారణకు రెండు కిలోల మెటారిజం అనిసిపోలియేను వంద కిలోల కంపోస్ట్‌లో వాడి ప్రతి చెట్టుకు కిలో చొప్పున వినియోగించాలన్నారు.

కేజీబీవీని తనిఖీ చేసిన డీఐఈవో

శంకరపట్నం, సెప్టెంబర్ 12: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని డీఐఈవో జగన్మోహన్‌రెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు నూతనంగా అందుబాటులోకి తీసుకువచ్చిన ల్యాబరేటరీని సందర్శించారు. ల్యాబ్ పరికరాలు, కిట్‌లను పరిశీలించారు. ల్యాబరేటరీని వినియోగిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ సూపరింటెండెంట్ మల్లికార్జున్, సీఆర్టీలు, విద్యార్థులు ఉన్నారు.

విద్యార్థికి బీఆర్ఎస్వీ నాయకుల పరామర్శ

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 12: పాముకాటుకు గురై కరీంనగర్‌లోని ప్రభుత్వ ప్రధాన దవాఖానలో చికిత్స పొందుతున్న సుల్తానాబాద్‌లోని సోషల్ వెల్ఫేర్ వసతి గృహ విద్యార్థి బత్తుల మాన్వితను బీఆర్ఎస్వీ నాయకుడు, శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి చుక్క శ్రీనివాస్, నగర అధ్యక్షుడు బొంకూరు మోహన్ పరామర్శించారు. రాష్ట్రంలోని ఎస్సీ గురుకుల వసతి గృహాలను ప్రభుత్వం కావాలనే చిన్న చూపు చూస్తున్నదని, పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడిచినప్పటికీ రాష్ట్రంలోని ఎస్సీ సోషల్ వెల్ఫేర్ గురుకుల వసతి గృహాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. లేకుంటే మంత్రుల కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఇల్లందకుంట సెప్టెంబర్ 12: ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు. గురువారం మండల కేంద్రంలో పలు పాఠశాలల్లో సభ్యత్వ క్యాంపెయిన్ చేపట్టారు. ఇక్కడ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రాచారి, రాష్ట్ర కార్యదర్శి కిషన్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి శ్యామ్‌కమార్, రజాక్ పాషా, పురుషోత్తంమూర్తి, రవినాయక్, రవి, రామలక్ష్మి, కౌసల్య, తిరుపతి ఉన్నారు.

ఆర్యవైశ్య మహాసభ మీడియా కన్వీనర్‌గా మహేందర్

తెలంగాణచౌక్,సెప్టెంబర్12: జిల్లా ఆర్యవైశ్య మహాసభ మీడియా కన్వీనర్‌గా చిట్టిమల్ల మహేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు కన్న కృష్ణ నగరంలోని వైశ్య భవనంలో గురువారం నియామక పత్రం అందజేశారు. ఇక్కడ యువజన జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సకిలం స్వప్న,నాయకులు మునీందర్, భద్రయ్య, అంజనీప్రసాద్ పాల్గొన్నారు.

సీపీఎం కార్యదర్శి మృతి పట్ల సంతాపం

తెలంగాణచౌక్, సెప్టెంబర్12: భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో మృతి చెందడం పట్ల సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి గురువారం ఒక ప్రకటనలో తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచే వామపక్షాల భావజాలాన్ని అలవర్చుకొని విద్యార్థి నాయకుడిగా ఎన్నో పోరాటాలను నిర్వహించారని తెలిపారు. సీపీఎం పార్టీలో చురుకైన పాత్రపోషించి అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించాడని తెలిపారు. ఆయన మృతి పట్ల జిల్లా సమితి పక్షాన తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు.

నేడు సమగ్ర సస్యరక్షణ యాజమాన్యంపై సదస్సు

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 12: కూరగాయల సాగులో సమగ్ర సస్యరక్షణ యాజమాన్య సదస్సును శుక్రవారం దుర్శేడ్‌లోని రైతు వేదికలో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేశామని ఏవో సత్యం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ ఐపీఎం, ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తలు హాజరై తగిన సూచనలు ఇస్తారని తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని సూచించారు.

క్రీడాదుస్తుల పంపిణీ

చిగురుమామిడి, సెప్టెంబర్ 12: బొమ్మనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయురాలిగా ఆరేండ్లపాటు విధులు నిర్వర్తించి పదోన్నతిపై వెళ్తున్న పాలోజు ప్రతిమ గురువారం పాఠశాలలోని 60మంది విద్యార్థులకు 25వేల విలువైన క్రీడా దుస్తులను హెచ్ఎం లక్ష్మణరావు చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఇక్కడ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ తోట శ్రీలత, ఉపాధ్యాయులు శ్యామయ్య, జ్యోత్స్న, రమాదేవి, జ్యోతి, శంకర్, చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

సైదాపూర్, సెప్టెంబర్12: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు తీసుకోవాలని తహసీల్దార్ మంజుల సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ నిర్వహించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాస కార్యక్రమం చేశారు. ఇక్కడ ఎంపీడీవో యాదగిరి, సీడీపీవో సుగుణ, సూపర్‌వైజర్లు రాజశ్రీ, స్వరూప, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు ఉన్నారు.

నాణ్యమైన ఎరువులు విక్రయించాలి

తిమ్మాపూర్, సెప్టెంబర్ 12: రైతులకు నాణ్యమైన ఎరువులు విక్రయించాలని మండల వ్యవసాయశాఖ అధికారి జే సురేందర్ పేర్కొన్నారు. గురువారం ఆయన పలు గ్రామాల్లోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. వ్యవసాయశాఖ నిబంధనలు పాటించి విక్రయాలు జరపాలని సూచించారు. ఎవరైనా ఎక్కువ ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

భూకబ్జాదారులపై చర్యలు

జమ్మికుంట (హుజూరాబాద్ టౌన్), సెప్టెంబర్ 12: జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలోని 22గుంటల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అక్బర్‌పాషా, మహేంద్రనాథ్‌గౌడ్ ఈ నెల 6న హెచ్ఆర్సీకి ఫిర్యాదు చేశారు. ఇందులో ఎన్ఆర్ఐ, తహసీల్దార్, కమిషనర్, సర్వేయర్ల హస్తం ఉన్నట్టు పేర్కొన్నారు. ఈ మేరకు స్పందించిన హెచ్చార్సీ తహసీల్దార్, కమిషనర్, ఎన్నారైపై కేసు నమోదు చేసింది.

దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, సెప్టెంబర్ 12: మైనార్టీ యువతకు వివిధ రంగాల్లో శిక్షణ అందించేందుకు ఔత్సాహిక వృత్తిశిక్షణ సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పీ పవన్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ, టాస్క్, ఈజీ ఎంఎం, మెప్మా, జాతీయ సాంకేతిక సంస్థల గుర్తింపు పొందినవారు దరఖాస్తు ఫారాలను తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ పేరిట హైదరాబాద్ నాంపల్లిలో గల కార్యాలయంలో అందజేయాలన్నారు. అక్టోబర్ 4లోగా వచ్చిన దరఖాస్